
# "గాసిప్ గోల"

## భానుమతీ రామకృష్ణ



ఆనాడు, రుక్మిణిని శ్రీకృష్ణుడు రథంలో ఎత్తుకుని వెళ్ళిపోయిననాడు పెళ్ళియిల్లు ఎంత గుప్పుమన్నదో, మా యింటి పక్కన వున్న వీరాస్వామి రాజా కూతురు కనకదుర్గ వెంకటేశంతో పట్నం పారిపోయిందంటే అంత గుప్పు మన్నది మా వీధి వీధంతా — తెల్లవారక ముందే అంట్లు తోమడానికి వచ్చిన మా పనిమనిషికి కనకదుర్గవాళ్ల యింటి పనిమనిషి చెప్పేసెయడం, మా పనిమనిషి మా యింట్లో అందరికీ చెప్పేయడమే గాక, ఆ వీధి వీధి కనబడ్డవాళ్ళ కంతా అదే పనిగా చెప్పుతుంటూ కొంపతు పోయిందన్లే వుంది — మేము లేచేసరికి ఆ వీధి అమ్మలక్కలంతా అక్కడక్కడ గుమిగూడి చెక్కిళ్లు నొక్కుకోడం, గుసగుసలాట్టం అంతా కనకదుర్గ విషయమే ననిపించింది. కనకదుర్గ తండ్రి వీరాస్వామిరాజా కేకలు మామూలుగా వినిపించినట్లు ఆరోజు వినిపించకపోవడం వల్ల మేమూ నిజమే ననుకోవలసి వచ్చింది. వీరాస్వామిరాజా చాలా డాబుసరీ మనిషి. ఈ పక్క ఆ పక్క యిండ్ల వాండ్లకు వినిపించేట్టు తన యింట్లో ఆరోజు ఏం వంట చెయ్యాల్సిందీ, ఎలాటి పదార్థాలు కొనబోతున్నదీ గట్టిగా కేకలువేసి పనివాళ్లతో చెపుతుంటాడు, గొప్ప కోసం. అలాగే అన్ని విషయాలూ బయటవాళ్లకు వినిపించేట్టు మాట్లాట్టం అతనికి అలవాటయి పోయింది. అతనివల్ల కొంత తలనొప్పి రోజూ కలుగుతుంటుంది పక్కయింండ్ల వాండ్లకు.

వీరాస్వామిరాజా కొక ఓల్డు మోడల్ కారుంది ఆ కారు స్టార్టు కాదు. ప్రొద్దుటే వాళ్లింటి పనివా




ళ్లంతా ఆ కారును వెనక్కీ ముందుకీ పని సార్లు తోయ్యాలి. అక్కడికీ స్టార్టు కాక పోతే యింక వీధిని పడతారు ఆ కారును తోస్తూ. పెద్ద తిరునాళ్లలాగా దార్ని పోయే వాళ్లంతా వీరాస్వామిరాజా కారును తోస్తూ వో కాసేపు ఆగి చూట్టం స్టీరింగు తిప్పుతూ వీరాస్వామిరాజా డాబుసరిగా పనివాళ్లమీద కేకలు వేయడం రోజూ మాకు యింటిముందు జరిగే భాగోతం. అసలి తకూ ఆకారు తోయించి కష్టపడి స్టార్టు చేయించి తను చేయబోయే ఘన కార్యం కూరగాయలు తేవడం — అదొక సరదా వీరాస్వామిరాజాకు — ఒక్కొక్క సారి కారు స్టార్టు కాకపోతే అలాగే మార్కెట్టువరకూ తోయించుకు పోయి అక్కడ దిగి కూరగాయలు కొని మళ్లీ కారు తోయించుకుంటూ యింటికి వస్తాడు. మార్కెట్ దగ్గిరగనక సరి పోయింది, లేకపోతే కారు తోసే పని వాళ్లగతి ఏంకావాలి? అందుకే మేమంతా వీరాస్వామిరాజాను 'తుగ్లక్' అంటుం టాము.

పాపం అతను చాలా మంచివాడు, మంచి హృదయం గలవాడు అని కూడా అంటుంటారు. నిజానికి వీరాస్వామి రాజా చాలా ధారాళంగా ఖర్చుపెట్టుతుం టాడు దానధర్మాలకు. అడిగిన వాళ్లకు లేదనడు. ముఖ్యంగా "రాజాగారు యివ్వకపోతే యింకెవ రిస్తారు. ప్రభు వులు తమ తాతతండ్రులు అంతిచ్చారు, యింతిచ్చారు" అని యాచకానికి వచ్చిన భట్రాజులు కాస్త పొగిడితే యింక వీరా స్వామిరాజా విజృంభించి తన తాతల నాటి గొప్పంతా పక్కయిళ్లవాళ్లు వినేట్టు గట్టిగా కేకలువేసి చెప్పి తన గొప్పంతా చాటి ఆ వచ్చిన వాళ్లకు అడిగినంత ముట్టచెప్పి పంపుతుంటాడు పాపం... ఒకవిధంగా వీరాస్వామిరాజా మంచివాడే అనిపిస్తుంది. 'రాజా' అనిపించుకోడానికి చేసే దుబారు, హడావిడి తప్పితే. యింట్లో ఎవరైనా కొత్తగా పనివాళ్లు వస్తే మొదట వాళ్లకు చెప్పేది అయ్య గారు....వగైరా అనకూడదు 'రాజా గారు' అనా లని వుత్తరువట. ఒకసారి వీరాస్వామిరాజాగారు వాళ్ల యింటి పనిలో చేరిన పిల్లవాణ్ణి మెడబట్టి బయ టకు గెంటాడు మిట్టమధ్యాన్నం. తీరా ఏమిటీ అని విచారిస్తే వీరాస్వామి రాజాగార్ని 'రాజాగారూ' అని పిలవ లేదట — 'అయ్యా' అన్నాడట — 'రాజా' అని ఎందుకు పిలవలేదురా వెధవా అంటే యింకెక్కడ రాజులండీ తరా జులు... రాజుల్ని యింకమీదట సిని మాల్లో చూడాల్సిందే ఏషాల్లో....రాజు లంతా పుస్తకాల్లోనూ, సినిమాల్లోనూ దిగడిపోయా రండి........అన్నాట్ట ఆ పిడుగు — దాంతో రాజాగారికి ఒళ్లు మండిపోయి వుంటుంది. 'వెధవా నన్ను సినిమా రా జంటావా.' అని వాణ్ణి బయ టకు గెంటాడు. ఎప్పుడూ ఏదో వుప



ద్రవం జరుగుతూంటుంది ఆ యింట్లో. వీరాస్వామిరాజా గారి భార్య పేరిం దేవమ్మ పెదరాణీగారికి పదిపుట్ల చెవుడు. వారిద్దరికీ కలిగింది ఒకే ఆడపిల్ల. ఆ పిల్లే 'కనకదుర్గ' చిన్న రాణీగారు. కనక దుర్గను ఎండముఖం చూడనివ్వకుండా లోపలి ఘోషాలోనే వుంచి చాలా గారా బంగా పెంచారు, రాజాగారూ. రాణీ గారూ. కనకదుర్గ హద్దూ అపూ లేకుండా పెరిగి పెరిగి శారీరకంగా చాలా పెరిగింది. చివరకు వాళ్ల వాకిలి పట్టకుండా తయారయింది కనకదుర్గ, పట్టుమని పదహారేళ్లు నిండకముందే. ఆ పిల్ల ఎక్కడ కందిపోతుందో అని పూచికపుల్ల ఎత్తు పనికూడా చేయించ కుండా పెంచారు రాణీగారు రాజాగారు. కాస్తకూడా వ్యాయామం లేని ఆపిల్ల శరీరం అడ్డంగా పెరిగింది. పెళ్లీడు కొచ్చిన ఏనుగు పిల్లలాంటి ఆ పిల్లను ఎవరు చేసుకుంటారా. అనే దిగులు ఎదురింటి, పక్కిండ్ల వాళ్లకు మాకు పట్టుకుంది కాని, రాజాగారికీ, రాణీ గారికీ అసలు దిగులు లేకపోగా కట్నం ఎక్కువిస్తే 'రాజాగా'రైన నాకూతుర్ని కళ్లకద్దుకు చేసుకుంటా రని వాళ్ల అభి ప్రాయం. చాలా సంబంధాలు విచారిం చాడు వీరాస్వామిరాజా. ఎవరూ ధైర్యం చేసి పిల్లను చేసుకోడానికి ముందుకు రాకపోగా 'పిల్లకాదు ఏనుగుపిల్ల' అనే వదంతి అన్నిచోట్లా పాకిపోయింది. దాంతో వీరాస్వామిరాజా ప్రయత్నిం చిన రెండు మూడు మంచి సంబంధాలు



కూడా పిల్లను చూడకుండానే వద్దన్నారని తెలిసింది.

చివరకు వీరాస్వామి రాజాకు ఎవరో బుద్ధి చెప్పారుట — పిల్ల ఏనుగుగున్నలా వుంటే ఎవరు చేసుకుంటారు! కాస్త ఒళ్లు తగ్గితే కాని పెళ్లి కాదని. అందుకు వీరాస్వామిరాజాగారు డాబ్ సరీగా "మాది జమీందారు కుటుంబం, మా పిల్లలంతా పాలు, వెన్న, పెరుగులు తిని పుష్టిగానే వుంటారు. లేనివాళ్ల పిల్లల్లాగా మా పిల్ల సన్నగా ఎల్లా వుంటుంది," అని వాదించాట్ట. సరే, నీ ఖర్మ పొమ్మనుకున్నారు సలహా చెప్పిన స్నేహితులు. "పెళ్లీడు కొచ్చిన పిల్ల యింత లావుగా వుండడం, సంబంధాలు రావడం, ఒద్దని పోవడం, ఏమీ బాగాలేదనీ, కొద్ది రోజులు అన్నం పెట్టడం మానేసి, కాస్త రొట్టె, పాలూ యిస్తుండమనీ," ఆపిల్ల మేలుకోరిన అమ్మలక్కలు పెదరాణీగారితో చెప్పారు ధైర్యం చేసి. దానికి ఆ పెదరాణీగారు సలహా చెప్పిన వాళ్లమీద మండిపడి "మా పిల్లను చూచి మీ అందరి కండ్లు కుట్టినట్లున్నాయి, దానికీ దాని ఒంటికీ దృష్టి పెడుతున్నారు" అని ఆవిడగారు ఒక గుమ్మడికాయ తెప్పించి కనకదుర్గ చుట్టూ చుట్టి వీధిలో వేసించట — అమ్మలక్కలంతా చాలా నొచ్చుకున్నారు — "మంచికిపోతే యిలాగే చెడుపస్తుందంటారు" అని — ఆవిధంగా మరి రెండు సంవత్సరాలు గడిచిపొయ్యాయి. కనకదుర్గకు పెళ్లి సంబంధం ఒక్కటి కూడా కుదరలేదు. ఒకోరోజు వీరాస్వామిరాజా వాళ్ల యింటి వరండాలో గట్టిగా కేకలు వేసి పనివాళ్లకు చెబుతున్నాడు మా అందరికీ వినిపించేందుకో, లేక తన చెవిటి భార్య గారికి వినిపించేందుకో మరి "దుర్గ పెళ్లి విషయం అంతా సెటిల్ అయిపోయింది. యీ శ్రావణమాసంలోనే ముహూర్తం; వూరగాయలు పచ్చళ్లు పెడియాలు వగైరా అన్నీ వియ్యాలవారికి ఒక్కటి కూడా తక్కువ కాకూడదు. యిరవయి వేలు కట్నం యిచ్చి పదివేలు లాంఛనాలిచ్చి తీరా భోజనాల విషయంలో వెలితి పడకూడదు. అందరూ జమీందారింటి పెళ్లి అనాలి. నా పరువు ఎట్లా కాపాడతారో" అని. దాన్ని బట్టి ఆ వీధి అంతటికీ ఆ క్షణంలోనే తెలిసిపోయింది కనకదుర్గకు ఎక్కడో సంబంధం కుదిరిందని. యింక చుట్టుపట్ల అమ్మలక్క లందరికీ ఆతృత హెచ్చిపోయింది — కనకదుర్గ కొచ్చిన ఆ సంబంధం, ఎక్కడిది! ఎల్లాంటి వారిది! ఏవూరు వారిది! వగైరా తెలుసుకోవాలని. ఒక్కొక్కరే పెదరాణి పేరమ్మ గారి దర్శనానికి వెళ్లారు — మళ్లీ చీవాట్లు తినాలనే మాట మర్చిపోయి. పెదరాణీ గారు యీ సారి ప్రసన్నంగానే జవాబులు యిచ్చారు వినిపించినంతవరకూ — పిల్లవాడు జమీందారీ కుటుంబంలోనివాడనీ, పెద్ద చదువు చదివాడనీ, రాజాగారు



పెళ్లయ్యాక యింగ్లాండు పంపించి యింకా పైచదువులు చదివించాలనుకున్నారనీ. రాణీగారు చెపుతూంటే అమ్మలక్కలంతా 'ఆ' అని విన్నారు — కాని పిల్లను చూశారా అని అడగలేకపోయారు పోయినసారి జరిగిన పరాభవాన్ని జ్ఞప్తి చేసుకుని. ఎవరి దోవన వాళ్లు వెళ్లారు. అంతా విని. కాని రాజాగారి యింటి పనివాళ్ల వల్ల తెలిసిన విషయం ఏమిటంటే — పిల్లవాడికి చదువు చాలా తక్కువ, చాలా బీద కుటుంబం, ఒకడే కొడుకు, వాళ్లకు ఆస్తి లేదు, కట్నానికి ఆశపడి ఆ తలిదండ్రులు కొడుక్కు చేసుకోవడానికి యిష్టపడ్డారు అని. పాపం ఎవరో ఆ నిర్భాగ్యుడు అనుకున్నారు అంతా — పిల్లను చూట్టానికి వచ్చారు పెళ్లివారు — వీరాస్వామి రాజాగారు కట్నం గిట్నం లాంఛనాలు వగైరా అన్నీ మాట్లాడి, అన్నీ ఏర్పాట్లు చేసి. పిల్ల నచ్చకపోయినా, పెళ్లికొడుకు తరపువారు మాట తప్పడానికి వీల్లేకుండా కట్నంలో కొంత అడ్వాన్సు యిచ్చి. అన్ని బందోబస్తులు చేశారు. పెళ్లి చూపులకు వచ్చిన పిల్లవాడు పిల్లను చూచి భయపడిపోయాట్ట. కుర్రవాడికి కట్నం వస్తుందనే ఆశతో తలిదండ్రులు పిల్లను చూశారు. అంతేగాకుండా మాట యిచ్చారు; అడ్వాన్సు తీసుకున్నారు వీరాస్వామిరాజా దగ్గిర. ఇంకేం చేయడానికీ వీల్లేని పరిస్థితి. కుర్రవాడికి ఎంతో నచ్చచెప్పారట, పాపం. కాని పెళ్లి చూపుల కొచ్చి వెళ్లిన మర్నాడే పెళ్లికొడుక్కు జ్వరం వచ్చిందిట. దడుపుజ్వరం అనుకున్నారట తలిదండ్రులు. మర్నాటికి తగ్గిపోతుందిలే అనుకున్న జ్వరం హెచ్చిపోయి వారం రోజు లయినా వదలకుండా టైఫాయిడ్ లోకి తిరిగిందట జ్వరం. ఒక్కగానొక్క కొడుకు. పెళ్లి చూపులు అయిన వెంటనే అలా జ్వరంవచ్చి పడిపోవడం చూచి. తల్లిదండ్రుల కట్నం ఆశ అంతరించి పోయింది. వీరాస్వామిరాజాను వెంటనే పిలిపించి, యిచ్చిన కట్నం బాపతు అడ్వాన్సు తిరిగి యిచ్చేశారట. మీ పిల్లావద్దు యీ కట్నమూ వద్దని.

అన్ని ఏర్పాట్లూ చేసి చివర్లో యీలా జరుగుతుందనుకోలేదు పాపం రాజాగారు. కట్నం బాపతు అడ్వాన్సు తిరిగి యిచ్చాక పిల్లవాడి ఒళ్లు నెమ్మదించిందిట పాపం. యింట్లో పనివాళ్లముందు వీరాస్వామిరాజాగారికి తలవంపు లయిపోయింది. కనకదుర్గ దరిద్రప్పిల్ల. కాబోయే పెళ్లికొడుక్కు జ్వరంవచ్చి అయింది పోయిందన్నట్లు అయిపోయిందిట — అని వూరంతా పాకిపోయింది.


తలవని తలంపుగా అన్ని ఏర్పాట్లూ చేసిన పెళ్లి ఆగిపోవడం నలుగుర్లో అవమానమే గాక దిగులుతో కొద్ది రోజులు మంచాన పడ్డారు రాజాగారు. మా వీధిలో సందడి తగ్గిపోయింది.

ఆతర్వాత కొన్ని మాసాలు గడిచి పోయాయి. అర్ధరాత్రి వీరాస్వామిరాజా యింటిముందు స్థలంలో ఏదో కరకర చప్పుడు వినిపించేది. కాసేపు గుసగుస మాట్లాడుతున్నట్లు మాటలు వినిపించేవి. మళ్లీ కరకర చప్పుడు వినిపించేది. ఆ చప్పుడుకు వీధి కుక్కలు కూడా అప్పుడప్పుడు మొరగడం వెంటనే ఆ చప్పుడు ఆగిపోవడం జరుగుతుండేది. మాకు కూడా ఆశ్చర్యంగా వుండేది — ఏమిటీ తమాషా అర్ధరాత్రిపూట వీరాస్వామి రాజా యింట్లో యీ చప్పుళ్లని. ఒకవేళ వీరాస్వామిరాజాగారి కారు తోస్తున్నారా అని వీధిలోకి చూస్తే అలాంటిదేదీ కనబడదు. రాజాగారి కాంపౌండుకు, మా కాంపౌండుకు మధ్య గోడ వుంది. ఆ గోడ పక్కన బాదం చెట్లు. నిమ్మచెట్లు. వేపచెట్లు. ఒకటిరెండు మామిడిచెట్లు. వాళ్లవి మావి కలిపి చెట్లు దట్టంగా పెరిగి వాళ్ల యిల్లు మాకు, మాయిల్లు వాళ్లకు కనిపించకుండా చేసేసాయి. మాటలు మాత్రం వినవచ్చు పక్కనే కాబట్టి; మనుషులు కనిపించరు. పై మిద్దెమీదికి వెళ్లితే తప్ప. అర్ధరాత్రి డాబామీదికి వెళ్లి చూచే ఓపిక లేక మన కెందుకొచ్చిందిలేఅని నిద్రపోయేవాళ్లం. కాని తెల్లవారిన తర్వాత రాత్రి వినిపించిన చప్పుడును గురించి ఆలోచించేవాళ్లం. ఎలాగైనా యీవేళ తప్పకుండా పై డాబామీది కెళ్లి చూడాలి. పక్కింట్లో అర్ధరాత్రి వినిపించే గరగర చప్పుడేమిటో అనుకొనే వాళ్లం. మళ్లీ అర్ధరాత్రి చప్పుడు విన్నప్పుడు నిద్రకళ్లతో పైకి ఎవరెడతారబ్బా అనుకొనేవాళ్లం; నిద్ర మైకంలో. కాసేపు చప్పుడు వినిపించకపోతే మళ్లీ నిద్ర పట్టేది. బహుశా దయ్యం అని నా మనసులో ఓమూల భయం. అందుకే అన్ని రోజులూ అర్ధరాత్రి చప్పుడు వినిపించినప్పుడు మెలకువ వస్తే, డాబామీదికి వెళ్లడానికి నాకు ధైర్యం వుండేదికాదు. నేను వెళ్లేదాన్నీ కాదు; మావారు వెళ్లి చూసొస్తానంటే కూడా వెళ్లనిచ్చేదాన్ని కాదు. ఒకవేళ దయ్యం అయితే అమాంతం కొత్త మనుషుల మీదికి దూకవచ్చని నా భ్రమ.

ఒకరోజు డాబామీదనే పడకలు వేశాం. వీరాస్వామిరాజాగారి కాంపౌండులో అర్ధరాత్రి వినిపించే శబ్దాల అంతు తేల్చాలని మావారు తీర్మానించుకున్నారా రోజు. పిండి ఆరబోసినట్లు వెన్నెల. వెన్నెల రోజు తెల్ల చీర కట్టుకొని డాబా మీద నిద్రపోయిన ఒక పడుచును దయ్యం పట్టుకుందని ఎదురింటి భారతమ్మ చెప్పింది ఎప్పుడో ఒకసారి. ఆసంగతి జ్ఞాపకం లేక ఆరోజు తెల్లచీర కట్టుకున్నాను. తీరా డాబామీద వెన్నెట్లో కూర్చున్నప్పుడు నాకు జ్ఞాపకం వచ్చి భయపడి పోయాను. యీ సంగతి చెబితే మావారు నమ్మరు. వెంటనే దుప్పటి ఒంటినిండా కప్పుకుని కూర్చున్నాము



చాలాసేపు. పక్కింట్లోనే నిశ్శబ్దంగా వుంది. మావారు కాస్త నిద్రపట్టించారు. నేను భయంతో అలాగే బిగుసుకు పొయ్యాను. నిద్రపోదామని ప్రయత్నం చేశాను. కొత్తచోటు కావడం వల్ల నిద్ర పట్టలేదు. పక్కయింట్లో అర్ధరాత్రి చప్పుళ్లు ఒకవేళ దయ్యాల బాపతు అయితే ఆ దయ్యం కాంపౌండు పక్కనుండే చెట్లమీ దెక్కి మా డాబామీదకు సులభంగా ఎగిరి రావచ్చు. ఆ మాట మనసులో అనుకున్నప్పుడు వులిక్కిపడ్డాను. కింద హాల్లో గడియారం ఒకటి కొట్టింది. ఒంటిగంటప్పుడు నేను మేలుకునే వున్నాను అన్న విషయం తెలుసుకుని నాకు భయం వేసింది. కాసేపటికి పక్కయింట్లో గరగర చప్పుడు వినిపించడం ఆరంభమైంది. అసలే దయ్యం భయంతో ముడుచుకు పోయిన నేను అవతల నిద్రపోతున్న మావార్ని లేపే ధైర్యంలేక ముఖం వరకూ వున్న దుప్పటి ముఖంమీదికూడా లాక్కుని కండ్లు గట్టిగా మూసుకుని పడుకున్నాను. చాలాసేపు గరగర శబ్దం వినిపించింది. వింటూ కళ్లు మూసుకుని భయంతో అలాగే బిగుసుకు పోయాను. లేచే ధైర్యం లేదు. తెల్లచీర వేరేకట్టుకున్నా నామెమరి. వారు లేస్తారేమో అని దుప్పటి సందుల్లోంచి చూచాను. మంచి నిద్రలో వున్నారు. యీసారి గరగర చప్పుడుతో బాటు గుసగుస మాటలు కూడా వినిపించాయి. మళ్లీ గరగర శబ్దం ఎక్కువగా వినిపించింది. దాంతో బాటు సన్నగా ఏడుపు వినిపించింది. నా పై ప్రాణం పైనే పోయింది. వింటూంటే అంతా దయ్యాల కథల్లో చెప్పినట్లు వుంది పక్కింటి శబ్దాలు. నా గుండె వేగంగా కొట్టుకోడం పక్కనే అలారం పెట్టినట్లు నాకే వినిపించింది. యీసారి మావారికి మెళుకూ వచ్చింది. శబ్దం విని నన్ను లేపారు. నేను ముసుగులోంచే 'నేను రాను మీరువెళ్లి చూడండి' అన్నాను. ఆయన వెళ్లి డాబా పిట్టగోడమీదినుంచి బాగా ముందుకు వంగి, పక్కింటి వీరాస్వామిరాజాగారి కాంపౌండులోకి చూశారు. మరుక్షణం నా దగ్గిరికి పరుగెత్తుకుంటూ వచ్చి కూలబడి పొట్ట చెక్కలయ్యేట్టు నవ్వడం మొదలెట్టారు పైకి శబ్దం కాకుండా. నేను ధైర్యం చేసి ముసుగు తీసి నెమ్మదిగా లేచి కూర్చుని 'ఏమిటి?' అని సౌంజ్ఞతో అడిగాను — వారెందుకు నవ్వుతున్నారో అర్థంకాక — వెంటనే నాచేయి పట్టుకొని లాక్కెళ్లి పిట్టగోడమీదనుంచి నన్ను ముందుకు వంచి పక్కింటి కాంపౌండులోకి చూడమన్నారు; నవ్వాపుకుంటూ, చూశాను — ఏముందీ! దయ్యం కాకపోయినా, దయ్యంలాంటి వీరాస్వామిరాజా కూతురు కనకదుర్గ. ఒక చిన్న రోడ్డు రోలరును నడుముకు కట్టుకుని యీ చివరనుండి ఆ చివరకు ఆ చివర



నుండి యీచివరకు బరబర లాగుతోంది. నాకు నవ్వాగిందికాదు; వెంటనే నా నోరు మూశారు మావారు. కాసేపు రోలరు లాగడం, ఆపేసి సన్నగా ఏడుస్తోంది కనకదుర్గ. తను లాగలేనని పారిపోబోతుంటే. వీరాస్వామిరాజా బ్రతిమలాడి మధ్యమధ్య మళ్లీ రోలరును నడుముకు తగిలించి వెనకనుండి తను కూడా రోలర్ను నెడుతూ కనకదుర్గకు కాస్త సహాయం చేస్తున్నాడు. మెరక పల్లాలుగా వున్న వాళ్లింటి ముందు భాగం కనకదుర్గ రోడ్డు రోలరు లాగడంతో చాలా భాగం చదరమై పోయింది. పేరిందేవమ్మ పెదరాణీగారు మంచినీళ్ల మరచెంబు. పాల ఫ్లాస్కు, పళ్లు, విసనకర్ర వగైరా సరంజామాతో కూతురుకు వుపచర్య చేయిడానికి వరండాలో కూర్చుంది. కూతురు అవస్థ చూసి బాధపడిపోతోంది. "యిక చాల్లెండి, బిడ్డ నలిగిపోతోంది. దిక్కుమాలిన ఎక్సర్‌సైజు, చెమ





టలు కారిపోతోందిబిడ్డఒళ్లు" అనిమెల్లిగా అంటోంది. ఇద్దరం నవ్వలేక డొక్కలు నొప్పెట్టాయి. శబ్దం గాకుండా నవ్వడంలో మరీ పొట్ట చెక్కలయింది. ఆలాటి దృశ్యం యింతకుముందెప్పుడూ కని విన ఎరగ మనిపించింది. పాపం జమీన్‌దారీ దర్జా తగ్గకూడదని వీరాస్వామి పడే పాట్లు చూస్తే ఓ వైపు జాలేసింది. కనకదుర్గ అవస్ధ చూస్తే నవ్వుతోపాటు పాపం అనిపించింది. రోజూ అయ్యే అర్ధరాత్రి కరకర శబ్దం కనకదుర్గ వ్యాయామం కోసం రోడ్డు రోలరు లాగడం అన్నమాట. వీరాస్వామిరాజా లాంటి డాబుసరీ మనిషి కూతురుకోసం ఎన్ని అవస్థలు పడుతున్నాడా అనిపించింది. అప్పటికే వారం రోజు లయింది కరకర కసరత్ ఆరంభం చేసి. కాని కనకదుర్గ అంగుళం తగ్గినట్టు కనిపించలేదు. వాళ్లమ్మ పక్కనే పాలు నీళ్ళు విసనకర్రతో సిద్ధంగా వుంటే ఎల్లా తగ్గుతుంది పిల్ల? కొంతసేపటికి కనకదుర్గ ఏడిస్తే నడుముకట్టిన రోడ్డు రోలరు విప్పేశాడు వీరాస్వామిరాజా. కనకదుర్గ పరుగెత్తుకెళ్లి వాళ్లమ్మ రెడీగా వుంచిన చెంబుడు నీళ్లూ, ఫ్లాస్కు పాలూ తాగేసింది. పిల్లను ఒళ్లో పడుకోబెట్టుకుని వాళ్లమ్మ విసరడం మొదలెట్టింది. వీరాస్వామిరాజాగారు విచారంగా పడక కుర్చీలో కూలబడ్డారు, నిట్టూరుస్తూ.




ఆ మర్నాడే కనకదుర్గ వెంకటేశంతో పారిపోయిందనే గోల పుట్టింది. అర్ధరాత్రి ఆ రోడ్డు రోలరు లాగలేకనే పారిపోయి వుంటుం దనుకున్నాము మేము. వీరాస్వామి రాజా యిన్నాళ్లు విచారమన్నది ఎరగడు పాపం. ఆలాంటివాడికి ఒకటి తర్వాత ఒకటి అన్నీ యీలా జరగడంతో మనిషి నాలుగురోజులు కనబడలేదు. పక్కింట్లో వంటలు చేసి వార్చినట్లు లేదు పాపం. పెదరాణీగారు దిగుల్తో ఏమూలనో వుండి వుంటారు. యింటిల్లిపాదీ పనివాళ్ల దగ్గిర్నుంచీ దిగులుపడి పోయారు, కనకదుర్గ పరారి కావడంతో.

ఒకరోజు వీరాస్వామిరాజా కనకదుర్గను యింటికి తీసుకొచ్చాడు. కనకదుర్గను ఒక్కత్తెనే గాకుండా కనకదుర్గ కంటే రెండింతలు లావుగావున్న అల్లుడితో సహా బండి దిగాడు. తీరా ఆ ఏనుగులాంటి పెళ్లికొడుకు కనకదుర్గకు సొంత బావేనట. పల్లెటూర్లో సేద్యం చేసుకుంటున్న అతనికి కనకదుర్గ నివ్వను అని వీరాస్వామిరాజా వేరే సంబంధాలు వెదకడం మొదలెట్టాడు మొదట్లో డాబ్‌సరిగా. మరి యిప్పుడు తప్పనిసరి అయింది. ఎవరూ పెళ్లి చేసుకోక పోవడంతో, తన లావు తగ్గించడానికి అర్ధరాత్రి రోడ్డు రోలరు లాగించడం. నిద్ర లేకుండా తను ఆ రోలరు నడుముకు వేసుకుని లాగలేక ప్రాణం

విసుగెత్తి రహశ్యంగా వాళ్ల బావకు వుత్తరం వ్రాయించి అతణ్ణి రప్పించి ఎవరికీ తెలీకుండా వాళ్ల బావతో పల్లెటూరు వెళ్లిపోయిందిట. కనకదుర్గను పెళ్లాడగల సమర్దుడు వాళ్ల బావ వెంకటేశం ఒక్కడే నని తేలిపోయింది, అతణ్ణి చూడగానే. తర్వాత తిరుపతిలో పెళ్లి చేయడానికి వీరాస్వామిరాజా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విన్నాం. ఏమైతేనేం కనకదుర్గ కష్టాలు గట్టెక్కాయి, వాళ్ళ బావ పుణ్యమా అంటూ. యింక మీద అర్ధరాత్రి కరకర చప్పుళ్ళు మాకు వినిపించవు. రోడ్డు రోలరు లాగే అవస్థ కనకదుర్గకు తప్పింది పాపం. "ఎందుకు మీ అమ్మకూ నాన్నకూ చెప్పకుండా యిలా పారిపోయావు" అంటే "ఆ, అలా వెళ్ళకపోతేబావకు నన్నివ్వరుగా! అందుకే బావ వచ్చి నన్నెత్తికెళ్ళిపోయాడు. లేకపోతే ఎవరు లాగుతారమ్మా ఆ రోడ్డు రోలరు నిద్రలేకుండా!" అంటుంది కనకదుర్గ, బుంగమూతి పెట్టి.






'ధర్మరాజా! విను' మంటూ అశరీరవాణి ఇలా చెప్పసాగింది.

ఒకప్పుడు, మగధదేశంలో మణిగుప్తుడనే బేహారి ఉండేవాడు. అతని జీవితం చాలా చిత్రమయింది. అతను పుట్టిన కొద్ది గంటలకే తండ్రి చనిపోయాడు. అందరూ అతన్ని దరిద్రజాతకుడనీ, దురదృష్టవంతుడనీ అంటుండేవారు.

వారన్నమాటల్లో అసత్య మేమీలేదు. మణిగుప్తుని తండ్రి గొప్పవ్యాపారస్థుడు. భారత దేశంనుండి, మణులు, మాణిక్యాలు, పట్టువస్త్రాలు, కస్తూరి, పునుగు, జవ్వాజి, కుంకుమ పువ్వు, సుగంధ ద్రవ్యాలు, నింపుకొని అతని ఓడలు రేవులను విడిచిపెట్టేవి. ఆరు నెలలలోగా, మనదేశంలో లభ్యంకాని వస్తువులతో తిరిగి వచ్చేవి. ఈ వ్యాపారంలో మణిగుప్తుని తండ్రి కోట్లకుకోట్లు ఆర్జించాడు. అతని వ్యాపారం ప్రధానంగా, మహారాజులతో, చక్రవర్తులతో జరిగేది. అది కారణంగానే, అతనికి దేశదేశాల రాజుల వద్దా, ఉన్నతాధికారుల వద్దా ఎనలేని పలుకుబడి ఉండేది!

ఇంత భోగభాగ్యాలున్నా, మణిగుప్తుని తండ్రికి సంతులేదు. ఆ విచారం అతన్ని పట్టి పల్లార్చుతూనే ఉన్నది. బిడ్డలకోసం అతను పడరాని పాట్లు పడ్డాడు. చెయ్యరాని వ్రతాలు చేశాడు. ఆఖరుకు ఒక సిద్ధుని వలన, అతని కోర్కె తీరింది! అందుకయినా ఆ సిద్ధు డొక షరతును విధించాడు.

"నాయనా! సిరిసంపదలో, సంతానమో నీ కొక్కటే ప్రాప్తమున్నది!

రావూరి భరద్వాజ